RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం । 4 । ఆగస్టు । 2026

## అమరజీవి సున్నం రాజయ్య సేవలు చిరస్మరణీయం: సీపీఎం నేతలు



చర్ల, ఆగస్టు 3 (తెలంగాణ వాణి)

చర్ల మండల కేంద్రంలోని బీస్ రామయ్య భవనంలో అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య ఆరో వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. బందెల చంటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఆదివాసీల హక్కులు, పోడు భూముల పట్టాలు, ఇంటి స్థలాలు, ఉపాధి హామీ చట్టం సాధనలో రాజయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు పొడుపుగంటి సమ్మక్క, భీమగొని నవీన్ కుమార్, దొడ్డి హరినాగవర్మ, ఉడుగుల షారోను, వరదల వరలక్ష్మి, కట్టం స్పందన తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కనుబుద్ది దేవకు ఘన సన్మానం




భద్రాచలం, 03 ఆగస్టు (తెలంగాణ వాణి):

తెలంగాణ రాష్ట్ర పీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్‌గా నియమితులైన కనుబుద్ది దేవను భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా విభాగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నూతన బాధ్యతల్లో కనుబుద్ది దేవ సమర్థవంతంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడబాల వెంకటేశ్వరరావు, తమ్మళ్ల వెంకటేశ్వర్లు, వీరమాచనేని వినీల్, తెల్లం హరికృష్ణ, లంక శివతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త జీఎంను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి):

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్పత్తిఉత్పాదకతతో పాటు కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి పారిశ్రామిక సంబంధాలను సుహృద్భావ వాతావరణంలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి జె. గట్టయ్య, ఆఫీస్ బేరర్లు సందెబోయిన శ్రీనివాస్, శేషగిరిరావు, గుమ్మడి వీరయ్య, పిట్ కార్యదర్శులు ఎం.ఆర్.కే. ప్రసాద్, మధుకృష్ణ, కమల్, భూక్యా రమేష్, సౌజన్య, నాయకులు,పి. చంద్రయ్య, బండారు మల్లయ్య, మెంగన్ రవి, మెంగన్ రోషన్, శశివర్ధన్ రెడ్డి, కరుణాకర్, సాంబమూర్తి, అవినాష్, రాజ్‌కుమార్, అప్పారావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వాసంతిక, సంధ్యారాణి, భూపతి రమణ, అశ్విని, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యే పరామర్శ



లక్షెట్టిపేట, ఆగష్టు 3(తెలంగాణ వాణి):

ఇటీవల మృతి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సోమవారం పరామర్శించారు. గంపలపల్లిలోని రాందేని పెద్ద వెంకటేష్ తండ్రి అయినటువంటి రాందేని మల్లేష్, మోదేలలోని పాదం శ్రీనివాస్ తండ్రి అయినటువంటి పాదం లింగయ్య, వెంకట్రావ్ పేట్ కు చెందిన నలిమేల పోచమల్లు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులను మనోధైర్యంతో ఉండాలని,ఆ దేవుని కోరుకుంటున్నట్లు, వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకుని బాధ్యత నాదేనని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్,ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,సీనియర్ నాయకులు నాగభూషణం,పూర్ణ చందర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి-నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాతరాజు రాజేష్, మడిపెల్లి స్వామి,సురేష్ నాయక్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో మాజీ ఎమ్మెల్యే తాటి విస్తృత పర్యటన

**అనారోగ్య బాధితుల పరా మర్శ పలువురికి ఆర్థిక సాయం**

**పెద్దవాగు ప్రాజెక్టు పరిశీలన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**ప్రాజెక్టు పూర్తి చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు**





అశ్వారావుపేట ఆగస్టు 3 (తెలంగాణ వాణి)

మాజీ ఎమ్మెల్యేతెలంగాణరాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట మండ లంలోని పలు గ్రామాల్లో బీఆర్ ఎస్ నాయకులతో కలిసి విస్తృ తంగా పర్యటించారు. ప్రజలను ఆత్మీయంగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు అనారోగ్యంతో బాధపడు తున్నవారినిపరామర్శించిపలువురికిఆర్థికసహాయంఅందించారు.వినాయకపురంలో చిలకల గండి ముత్యాలమ్మ తల్లిని ద ర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మలే రియాతో బాధపడుతున్న మైలవరపు మల్లును పరామర్శించా రు.అదే గ్రామంలో శ్రీ యంత్రరా జసహిత కాళేశ్వరస్వామి దేవా లయ ధర్మకర్త భూక్య బిక్షంను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఊట్లపల్లిలో బండారు పార్వతికి రూ.2 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆసుపాకలో పాయం కన్నయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామంలో లివర్ వ్యాధితో బాధపడుతున్న భూక్య లక్ష్మణరా వుకు రూ.3 వేల ఆర్థిక సాయం, పండ్లు, బ్రెడ్ అందించగా, ఆటో ప్రమాదంలో గాయపడిన దంతానపల్లి సాయికి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు కొత్త మామిళ్లవారిగూడెంలో తాండ్ర యుగంధర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పా ల్గొని కోటా మహేశ్వరరావును పరామర్శించారు.నందిపాడులో కిడ్నీ వ్యాధితో బాధపడు తున్న పంజాబీ మయ్యను, అ నారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గిగే లక్ష్మిని పరా మర్శించిఇద్దరికీఆర్థికసహాయం అందించారు.తిరుమలకుంట గ్రామంలో ఉజ్జన సాయిబాబు కుటుంబ సభ్యులతో ఆత్మీయం గా ముచ్చటించారు. మాజీ సర్పం చ్ అభ్యర్థి మాడి ముత్యాలరా వును కలిసి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హార్ట్ స్టంట్ చేయించు కున్నతాటినాగేశ్వరరావు దిబ్బ గూడెం పంచాయతీ గాడ్రాల గ్రామానికి చెందిన తాటి ముత్యా లును పరామర్శించి ఆర్థిక సహా యం అందించారుఇటీవల మృ తి చెందిన మడకం ముత్యాల రావుకుటుంబసభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుమ్మడిపల్లిలో పుట్టా సత్యనారాయణను అనారోగ్యంతో ఇంటి వద్దవిశ్రాంతితీసు కుం టున్న దేరంగుల వెంకయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**పెద్దవాగు ప్రాజెక్టు వద్ద కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ తాటి**

అనంతరం గుమ్మడి వల్లి గ్రామంలోని పెద్దవాగు ప్రాజెక్టు ను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళ రావు హయాంలో గిరిజనులు, దళితులు, చిన్న, సన్న కారు రైతుల సాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఈ ప్రా జెక్టు గం డిపడి దెబ్బతిన్నప్పటికీ, పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ప్రా జెక్టు పనులు పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. సుమారు రూ.3.5 కోట్లతో చేపట్టిన పనులు తూతూమంత్రంగా జరి గాయని, రైతులకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. అశ్వారావుపేటతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వేలేరుపాడుకుక్కునూ రు మండలాల రైతులు కూడా ఈ ప్రాజెక్టుపైనే ఆధారపడి ఉన్నారని పేర్కొంటూ, ప్రభుత్వం వెంట నే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రై తుల హక్కుల కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్య మాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయజ్యోతి, డా. భూక్య ప్రసాద్‌రావు, కాసాని చంద్రమోహన్, కాసాని నాగశేషా పద్మ, అశ్వారావుపేట మాజీ టౌన్ అధ్యక్షుడు సంపూర్ణ, జుజ్జురపు శ్రీరామమూర్తి, అచ్యుతాపురం ఉప సర్పంచ్ పాకనాటి నాగేశ్వ రరావు, పేరాయిగూడెం మాజీ ఉపసర్పంచ్ తగరం జగన్నా థంవేదాంతపురం మాజీ సర్పం చ్ ప్రసాద్ ఊట్లపల్లిమాజీ సర్పంచ్ జ్యోత్స్నాబాయి, సంకుల స్వరూపరాణి, రఫీ, జమ్మిగూడెం మాజీ సర్పంచ్ కొండయ్య, గూడవర్తి వెంకటేశ్వ రరావు, ఆరేపల్లి గోవింద్ మాజీ జడ్పీటీసీ అంకిత మల్లికార్జున రావు మాటూరి మోహన్ పాల వలస జీవనరావుతగరం హరి, శ్రీనువేదాంతపురం ఉప సర్పం చ్ సంగీత వీరరాజు, రాజనాల గంగాధర్, శివతో పాటు బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుర్క కాశ ముస్లిం వర్గాలకు యాంత్రిక పనిముట్ల పంపిణీ

**రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్**






వనపర్తి, ఆగష్టు 3, (తెలంగాణ వాణి ప్రతినిధి)

తుర్క కాషా ముస్లిం కమ్యూనిటీ అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోటలోని ఏటీఆర్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తుర్క కాశ ముస్లిం వర్గాలకు యాంత్రిక పనిముట్లను అందజేసే రాష్ట్ర స్థాయి పథకాన్ని మంత్రి అజరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన 90 మంది తుర్క కాషా కమ్యూనిటీ లబ్ధిదారులకు రూ.54 లక్షల వ్యయంతో (ఒక్కో లబ్ధిదారునికి రూ.60 వేల విలువైన యూనిట్, 100శాతం సబ్సిడీతో) జనరేటర్లు, టూల్ కిట్లను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 సంవత్సరానికి 2,000 మంది లబ్ధిదారులకు రూ.12 కోట్ల వ్యయంతో పనిముట్లను మంజూరు చేశారు.మంత్రితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ తుర్క కాషా కమ్యూనిటీ సభ్యులు అత్యంత కష్టమైన వృత్తిలో జీవనోపాధి పొందుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న జనరేటర్లు, టూల్ కిట్లు వారి ఉపాధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. క్రికెట్ ఆడటం సులువు.. కానీ రాయి కొట్టే పని ఎంతో కష్టమైనదని తెలిపారు. కమ్యూనిటీ నుంచి వచ్చిన సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సహకరిస్తుందని, షాదీఖానాల నిర్మాణానికి కూడా అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. విద్యారంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి కొత్తకోటలో ప్రభుత్వ పాఠశాల ప్రారంభించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అహంభావాన్ని వీడి సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తుర్క కాషా కమ్యూనిటీ కోసం ప్రభుత్వం తొలిసారిగా ప్రత్యేకంగా ఈ పథకాన్ని అమలు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమాన్ని దేవరకద్ర నియోజకవర్గం నుంచి ప్రారం భించడం గర్వకారణమని తెలిపారు. ప్రజాపాలనలో అన్ని వర్గాలు, అన్ని రంగాలు సమానంగా అభివృద్ధి చెందుతు న్నాయని, గతంలో తుర్క కాషా కమ్యూనిటీ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభు త్వం వారి సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. కమ్యూనిటీ అవసరాల దృష్ట్యా షాదీఖానాల నిర్మా ణానికి ప్రభుత్వం సహకరించాలని మంత్రిని కోరారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ కమ్యూనిటీ సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందన్నారు. రాయి కొట్టే పనులు చేసే తుర్క కాషా కమ్యూనిటీ సభ్యులు గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి జనరేటర్, టూల్ కిట్ అందించే పథకానికి ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 సంవత్సరానికి 2,000 మంది లబ్ధిదారులకు రూ.12 కోట్ల వ్యయంతో ఈ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మైనార్టీల ఉపాధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని 50 లక్షల మంది మైనార్టీలకు అన్ని రకాల సంక్షేమ ప్రయోజనాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. శ్రమజీవులైన తుర్క కాషా సామాజిక వర్గానికి అవసరమైన పరికరాలను అందిస్తున్నామని, ఇంకా అర్హులైన వారు ఉంటే వారికీ కూడా ఈ పథకం ద్వారా లబ్ధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ పల్లవి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, తుర్క కాషా కమ్యూనిటీ అధ్యక్షుడు బడే సాబ్, టీజీఎంఎఫ్‌సీ ఏజీఎం ప్రవీణ్ కులకర్ణి, పవర్‌బిల్ట్ ఎగ్జిక్యూటివ్ కార్తీక్, సీడీసీ చైర్మన్ చంద్రమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కమ్యూనిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో ఇసుక మాఫియా రాజ్యం..?

**పోలవరంకొవ్వూరు నుంచి అక్రమ రవాణా ఆరోపణలు**

**యంత్రాంగం మౌనంపై ప్రశ్నలు**

**మీడియా ముసుగులో కొందరి సహకారం ఉందన్న విమర్శలు**

**సమగ్ర విచారణకు డిమాండ్**



అశ్వారావుపేట, ఆగస్టు 3 (తెలంగాణ వాణి)

ఆంధ్రప్రదేశ్తెలంగాణ సరిహద్దులోని అశ్వారావుపేట ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోందని స్థానికులు, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. పోలవరం, కొవ్వూరు ప్రాంతాల నుంచి ఇసుకను భారీ టిప్పర్లలో తరలిస్తూ తెలంగాణలోకి అక్రమంగా తీసుకొస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సరిహద్దు మార్గాల్లో యథేచ్ఛగా రవాణా?**

పాపిడిగూడెం, పేటమాలపల్లి, రాచన్నగూడెం, జీలుగుమిల్లి మీదుగా రాత్రింబవళ్లు ఇసుక టిప్పర్లు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఒక్కో టిప్పర్‌లో భారీ మొత్తంలో ఇసుక తరలిస్తూఅక్రమ లాభాలుఆర్జిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**యంత్రాంగం మౌనంపై అనుమానాలు**

ఇంత భారీ స్థాయిలో రవాణా జరుగుతున్నా మైనింగ్, పోలీసు, రెవెన్యూ శాఖలు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెక్‌పోస్టులు, జాతీయరహదారుల మీదుగా వాహనాలు వెళ్తున్నప్ప టికీ చర్యలు లేకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. ఒక్కో టిప్పర్‌లో 35 నుండి 40టన్నుల ఇసుకను నింపి ఒక్కో ట్రిప్‌కు ఏకంగా 40వేల వరకు అక్రమ లాభాలు గడిస్తున్నారు. పదుల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ నెలకు కోటి రూపాయలకు పైగా అక్రమ వ్యాపారం చేస్తుంటే అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం వెనుక అర్థమే మిటంటు స్థానికులు నిలదిస్తున్నారు.

**కొంతమంది మీడియా ప్రతినిధులపై ఆరోపణలు**

సమాజంలో జరుగుతున్న అన్యాయా లను ఎండగట్టాల్సిన కొందరు పాత్రికేయులు, ఈ ఇసుక మాఫియాకు కొమ్ము కాస్తుండటం అత్యంత దిగ్భ్రాంతికరమని, జర్నలిజం ముసుగు వేసుకొని, అక్రమార్కుల వద్ద లబ్ధి పొందుతూ, వారి అక్రమ రవాణాకు రక్షణ కవచంగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజాన్ని నిలదీయాల్సిన కలాలు, కాసుల కోసం అమ్ముడుపోయి, మాఫియాకు రహదారి పాస్ లుగా మారడం ప్రజాస్వామ్యానికే పట్టుకున్న గ్రహణమనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**సమగ్ర విచారణకు డిమాండ్**

రోజుకు పదుల సంఖ్యలో 40 టన్నుల ఇసుక టిప్పర్లు వెళ్తుంటే పోలీస్, మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు. అధికారులకు ఈ అక్రమ రవాణా కనిపించడం లేదా? లేక మాఫియా ఇచ్చే నజరానాల మత్తులో కళ్లు మూసుకున్నారా? నెలల తరబడి సాగుతున్న ఈ రాబందుల దందాపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏది? సరిహద్దుల్లో ప్రజాధనాన్ని, ప్రకృతి వనరులను దోచుకుంటూ, కృత్రిమ అభద్రతను సృష్టిస్తున్న ఇసుక మాఫియాపై, వారికి సహకరిస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించకపోతే అశ్వారావుపేట వేదికగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు.